వరంగల్‌కు త్వరలో కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తేతెలంగాణ): టీజీఎస్‌ఆర్టీసీ త్వరలో వరంగల్ రీజియన్ పరిధిలో 82 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేనున్నది. హైదరాబాద్, నిజామాబాద్, ఏటూరునాగారం, ఖమ్మం, భూపాలపల్లి రూట్లలో ఈ బస్సులను నడపనున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు. వాటిలో 18 సూపర్ లగ్జరీ, 14 డీలక్స్, 21 సెమీ డీలక్స్, 29 ఎక్స్‌ప్రెస్ ఉన్నాయి.

ఊరికో 10 మందికి నాణ్యమైన విత్తనాలు

- సరఫరా చేయాలని వ్యవసాయ వర్సిటీ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 30(నమస్తే తెలంగాణ): ప్రతి రెవెన్యూ గ్రామం పరిధిలో ఐదు నుంచి 10 మంది అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి నిర్ణయించింది. నిధుల కోసం కేంద్రంలోని రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై)కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించింది. ఈ మేరకు వర్సిటీ పాలకమండలి సమావేశం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలకు పాలకమండలి ఆమోద ముద్ర వేసింది. వచ్చే ఏడాది నుంచి అమలు చేయాలని నిర్ణయించింది. సమావేశంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, అధికారులు పాల్గొన్నారు.

8 దేశాల్లో తిరు కల్యాణోత్సవాలు

హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తేతెలంగాణ): తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నవంబర్, డిసెంబర్ నెలల్లో యూకే, ఐర్లాండ్, యూరప్‌లోని 8 దేశాలు 13 నగరాల్లో శ్రీనివాస కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్టు టీటీడీ తెలిపింది. విదేశాల్లో నవంబర్ 9 నుంచి డిసెంబర్ 21 వరకు స్థానిక స్వచ్ఛంద, సాంస్కృతిక సంస్థలతో కలిసి కల్యాణోత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్టు వివరించింది.

ఆదివాసీ చిత్రకారుడికి రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు

రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఆనంద్‌రావు

జైనూర్, అక్టోబర్ 30: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం రాసిమెట్టకు చెందిన ఆదివాసీ గోండు చిత్ర కళాకారుడు మడావి ఆనంద్‌రావుకు చిత్రకళలో ప్రత్యేక గుర్తింపు లభించింది. ఢిల్లీలో 13 రోజులపాటు నిర్వహించిన గోండు పెయింటింగ్ వర్క్‌షాపులో ప్రతిభ కనబరిచిన ఆ నంద్‌రావుకు రాష్ట్రపతి ద్రౌపది ము ర్ము మంగళవారం అవార్డు అందజేశారు. దీపావళి పండుగ ఇతిహాసాన్ని వివరిస్తూ ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నాడు. గుస్సాడీ, తుడుం కొడుతున్న పెయింటింగ్, ఏత్నసూర్ పేన్ సం స్కృతి, సంప్రదాయాలను కండ్లకు కట్టేలా వేసిన చిత్రాలను చూసి రాష్ట్రపతి ఆనంద్‌రావును అభినందించారు.

ఈఆర్సీ చైర్మన్‌గా జస్టిస్ నాగార్జున ప్రమాణం

కొత్త చైర్మన్‌తో ప్రమాణ స్వీకారం చేయించిన సీఎస్

హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): తెలంగాణ విద్యుత్తు నియంత్రణ మండలి (టీజీ ఈఆర్సీ) చైర్మన్‌గా జస్టిస్ దేవరాజు నాగార్జున బుధవారం పద వీ స్వీకార ప్రమాణం చేశారు. ఎర్రగడ్డ కళ్యాణ్‌నగర్‌లోని ఈఆర్సీ కార్యాలయంలో ప్రభు త్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి జస్టిస్ నాగార్జునతో ప్రమాణం చేయించారు. ఇ ప్పటివరకూ ఈఆర్సీ చైర్మన్‌గా ఉన్న తన్నీరు శ్రీరంగారావు పదవీకాలం ఈ నెల 29తో ముగియగా, ఆయన స్థానంలో జస్టిస్ నాగార్జునను ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. పదవీ ప్రమాణం చేసిన అనంత రం జస్టిస్ నాగార్జున ఈఆర్సీ చైర్మన్‌గా బా ధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఈఆర్సీ పూర్వ చైర్మన్ శ్రీరంగారావు, పూర్వ సభ్యులు మనోహర్‌రాజు, బండారు కృష్ణ య్య, ఇంధ నశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో జే ఎండీ శ్రీనివాస్‌రావు, దక్షిణ తెలంగాణ వి ద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) సీఎండీ ముషారఫ్ అలీ, జస్టిస్ నాగార్జున సతీమణి శ్రీమతి అమూల్య, సోదరులు చిరంజీవి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జిగా సేవలు..

జస్టిస్ నాగార్జున స్వస్థలం వనపర్తి జిల్లా కేంద్రం. పాఠశాల విద్యను వనపర్తిలోని ప్రభుత్వ పాఠశాలలో, ఆర్‌ఎల్‌డీ కాలేజీలో బీఎస్సీ పూర్తిచేశారు. గుల్బర్గాలోని ఎస్ఎస్ఎల్ లా కాలేజీలో ఎల్‌ఎల్‌బీ, ఉస్మానియా వర్సిటీ నుంచి ఎల్‌ఎల్‌ఎం పూర్తిచేశారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా స్కాలర్‌షిప్‌ను సైతం ఆయన అందుకున్నారు. ఇదే వర్సిటీలో ఎంఏ ఏషియన్ స్టడీస్ విద్యనభ్యసించారు. నల్సార్ వర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తిచేశారు. 1991లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. 2004లో సీనియర్ సివిల్ జడ్జిగా .. 2010లో జిల్లా జడ్జిగా పదోన్నతి పొందారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లా జడ్జిగా, రంగారెడ్డి మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జిగా 2015 వరకు పనిచేశారు. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టు జడ్జిగా పదోన్నతి పొంది 2022 వరకు పనిచేసి, ఆ తర్వాత మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయి, అక్కడే పదవీ విరమణ పొందారు.

ఇది గురుతర బాధ్యత: జస్టిస్ నాగార్జున

విద్యుత్తు నియంత్రణ మండలి చైర్మన్‌గా నియామకం లు కావడం సంతోషంగా ఉంది. ఈ అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఈఆర్సీ చైర్మన్ అనేది గురుతరమైన బాధ్యత. విద్యుత్తు నియంత్రణకు గల చట్టాలను సమగ్రంగా అధ్యయనం చేస్తాం.. కమిషన్ సభ్యుల సహకారాన్ని తీసుకుని ముందుకెళ్తాం. వినియోగదారులు, వాటాదారుల సమస్యలను వేగంగా పరిష్కరించే ప్రయత్నం చేస్తాం. ప్రభుత్వం, డిస్కంల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుం టాం. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తునందించే విషయంలో కమిషన్ తన వంతు పాత్రను నిర్వహిస్తుంది.



సీఎస్ శాంతికుమారి నుంచి ప్రమాణ పత్రాన్ని తీసుకుంటున్న జస్టిస్ నాగార్జున

జీవో 27పై మిల్లర్ల మండిపాటు

- కొత్త విధానం పేరిట సర్కారు ఆంక్షలు
- అనేక అంశాలపై స్పష్టత లోపించిందని విమర్శలు
- ప్రభుత్వం క్లారిటీ ఇస్తేనే ధాన్యం దించుకుంటాం
- కలెక్టర్లకు రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లేఖలు

సిరిసిల్ల కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వినతిపత్రం అందజేస్తున్న రైస్‌మిల్లర్స్ అసోసియేన్ జిల్లా అధ్యక్షుడు పబ్బ నాగరాజు

కరీంనగర్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : వానకాలం ధాన్యం సేకరణ, సన్నబియ్యం, సీఎంఆర్ మిల్లింగ్‌పై ప్రభుత్వం విడుదల చేసిన జీవో 27పై మిల్లర్లు మండిపడుతున్నారు. ఈ జీవోలో నిబంధనలు విధించిన సర్కారు అనేక అంశాలపై స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. నిజాయతీపరులు, అక్రమార్కులను ఒకే లెక్కన కట్టిపడేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాము ధాన్యం దించుకునేది లేదని ఇప్పటికే రా రైస్‌మిల్లర్లు తెగేసి చెప్పడంతోపాటు కలెక్టర్లకు రా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్లు లేఖలు రాశారు. దీనిపై సర్కారు ఇలాగే ఒంటెత్తు పోకడకు వెళ్తే.. రా రైస్‌మిల్లులు మూసుకోవడానికి సిద్ధమే అన్న సంకేతాలను మిల్లర్లు కలెక్టర్లకు తేల్చిచెబుతున్నారు.

అందరూ అక్రమార్కులేనా ?

ఈ నెల 29న విడుదల చేసిన జీవోలో డిఫాల్టర్లకు ధాన్యం కేటాయించమని చెప్పిన సర్కారు.. ఇదే విషయంలో విధించిన పలు నిబంధనలు నిజాయతీపరులను, అక్రమార్కులను ఒకే లెక్కన కట్టిపడేశాయన్న విమర్శ లు ఉన్నాయి. మిల్లర్లలో దాదాపు సంగం మంది నిబంధనలకు లోబడి సీఎంఆర్ బియ్యం ఇచ్చారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన వివిధ రకాల చార్జీలు వెనుకాముందైనా.. నిబద్ధతతో సీఎంఆర్ పూర్తి చేశారు. అటువంటి వారికి జీవో 27లో సర్కారు ఎటువంటి మినహాయింపు ఇవ్వలేదు. ఇన్నాళ్లు నిజాయతీగా నడుచుకున్న మిల్లర్లను కూడా డిఫాల్టర్ల మాదిరిగానే.. బ్యాంకు గ్యారెంటీ, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని నిబంధన పెట్టడం ఎంత వరకు సముచితమన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అక్రమార్కుల జాబితాలోనే మమ్మల్ని లెక్కగడితే.. తమ నిజాయతీకి అర్థమేమిటన్న ప్రశ్నలు వారినుంచి వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంలో పునరాలోచన చేయాలన్న డిమాండ్ మిల్లర్ల నుంచి వస్తున్నది.

మిల్లింగ్‌చార్జీల్లోనూ అస్పష్టతే?

మిల్లింగ్ చార్జీలను క్వింటాలుకు రూ.150కి పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మిల్లర్లు డిమాండ్ చేశారు. మంత్రులతోపాటు ఆ శాఖాధికారులకు ఈ అంశాన్ని లిఖిత పూర్వకంగా తెలిపారు. ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో కొంత పెంచినట్టే పెంచి అంతలోనే కొర్రీలు వేయడంపై మిల్లర్ల నుంచి అసంతృప్తి వ్యక్తం అవుతున్నది. దొడ్డురకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 30, సన్నాలకు రూ.40 పెంపు చేసిన ప్రభుత్వం.. నిర్ధిష్ట గడువులోగా మిల్లింగ్ చేసిన మిల్లర్లకు మాత్రమే అని షరతు పెట్టింది. చాలా సందర్భాల్లో సీఎంఆర్ బియ్యం రెడీ చేసి ఎఫ్‌సీఐకి పెడుదామంటే.. గోదాముల్లో స్థలం లేక నెలల తరబడి మిల్లుల్లోనే బియ్యాన్ని నిల్వచేసిన రోజులు అనేకం. అంతేకాదు కొన్ని సార్లు రవాణా సౌకర్యం స్తంభించడం, వాతావరణ పరిస్థితులు సహకరించకపోవడం వంటి కారణాలు కూడా ఉంటాయి. ఈ పరిస్థితుల్లో నిర్ధిష్ట గడువులోపు సీఎంఆర్ ఇవ్వడం కష్టమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద జాప్యం జరిగినప్పుడు.. మిల్లింగ్ చార్జీలు ఎలా చెల్లింపులు చేస్తారన్న దానిపై స్పష్టత లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఒక మిల్లర్ ఇన్‌టైంలో 90 శాతం బియ్యం ఇచ్చి అనివార్యకారణాల వల్ల పదిశాతం ఇవ్వలేకపోతే.. మొత్తానికే పెంచిన మిల్లింగ్ చార్జీలు వర్తింపచేయకపోవడం కరెక్టు కాదని మిల్లర్లు వాదిస్తున్నారు. ఇన్‌టైంలో ఇచ్చిన బియ్యం కైనా పెంచిన మిల్లింగ్ చార్జీలు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

కలెక్టర్లకు లేఖలు

మిల్లుల సామర్థ్యానికి మించి ధాన్యాన్ని ఇస్తున్న ప్రభుత్వం.. అందుకు తగిన విధంగా కొత్త గోనే సంచులను ఇవ్వాలని ఈ విషయంపై కొత్త జీవోలో స్పష్టతలేదని మిల్లర్లు మండిపడుతున్నారు. పాత గోనే సంచుల్లో బియ్యం నింపితే లక్కపురుగు వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ధాన్యాన్ని మార్కెట్‌యార్డులు, మహిళా సంఘాలు, సహకార సంఘాల వంటివి కొనుగోలు చేస్తున్నాయని, స్థానిక ఒత్తిళ్లు లేదా ఇతర కారణాలు, లేదా వాతారణ పరిస్థితులు సహకరించనప్పుడు.. ఎఫ్‌క్యూ నిబంధనలు పాటించకుండా కొంటున్నారని మిల్లర్లు పేర్కొంటున్నారు. సదరు ధాన్యాన్ని మార్కెట్ నుంచి నేరుగా మిల్లులకు పంపిస్తే అవుట్‌టర్న్ రేషియో తగ్గుతుందని మిల్లర్లు వివరించారు. తమకు వచ్చిన ధాన్యం ఎఫ్‌క్యూ ప్రకారం ఉందా? లేదా? అన్నది మిల్లర్లు ఎక్కడ నిర్ధారించాలన్న దానిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఒక అధికారిక కమిటీ నియమించి, వారి ముందే అవుట్ టర్న్‌రేషియో తీయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా, జగిత్యాల జిల్లా రారైస్ మిల్లర్స్ అసోసియేషన్లు కలెక్టర్‌కు లేఖలు రాశారు. జీవో 27లోని అన్ని అంశాలపై స్పష్టత వచ్చిన తర్వాత మాత్రమే ముందుకు వెళ్తామని, లేదంటే తమకు ధాన్యం కేటాయింపులు చేయవద్దని కలెక్టర్లకు తెగేసి చెప్పడంతో ప్రస్తుతం కొనుగోళ్లు అధికారులకు సవాలుగా మారింది.

టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు

24 మంది సభ్యులతో కొత్త పాలక మండలి

హైదరాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): తిరుమల తిరుపతి దేవస్థానములు(టీటీడీ) పాలక మండలి చైర్మన్‌గా బీఆర్ నాయుడు(టీవీ 5 చైర్మన్) నియమితులయ్యారు. 24 మందితో టీటీడీ కొత్త పాలక మండలిని నియమించింది. ఈ మేరకు బుధవారం టీటీడీ ప్రకటన విడుదల చేసింది. పాలకమండలిలో ఏపీ నుంచి 12 మంది, తెలంగాణ నుంచి 5, కర్ణాటక 3, మహారాష్ట్ర 1, తమిళనాడు 2, గుజరాత్ నుంచి ఒకరిని సభ్యులుగా నియమించారు. పాలకమండలి చైర్మన్‌గా బీఆర్‌నాయుడు, సభ్యులుగా జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట ఎమ్మెల్యే), వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (కొవ్వూరు ఎమ్మెల్యే), ఎంఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే), పనబాక లక్ష్మి (కేంద్ర మాజీ మంత్రి), నన్నూరి నర్సిరెడ్డి (తెలంగాణ), సాంబశివరావు (జాస్తి శివ), నన్నపనేని సదాశివరావు, కృష్ణమూర్తి (తమిళనాడు), కోటేశ్వరరావు, మల్లెల రాజశేఖర్‌గౌడ్, జంగా కృష్ణమూర్తి, దర్శన్ ఆర్ఎన్, జస్టిస్ హెచ్ ఎల్ దత్, శాంతారాం, పీ రామ్మూర్తి (తమిళనాడు), జానకీదేవి తమ్మిశెట్టి, బొంగునూరు మహేందర్‌రెడ్డి (తెలంగాణ), అనుగోలు రంగశ్రీ (తెలంగాణ), బూర్గపు ఆనందసాయి(తెలంగాణ), సుచిత్ర ఎల్లా (తెలంగాణ), నరేశ్ కుమార్(కర్నాటక), డాక్టర్ అదిత్ దేశాయ్(గుజరాత్), హెచ్ బోర సౌరభ్ (మహారాష్ట్ర) లను నియమించారు.

బీఆర్ నాయుడు

టీటీడీలో తెలంగాణకేది ప్రాధాన్యం ?

టీటీడీ బోర్డు నియామకంలో తెలంగాణకు తీవ్ర వివక్ష ఎదురైంది. తెలంగాణ నుంచి ముగ్గురిని నియమించినట్టు టీటీడీ చెబుతున్నప్పటికీ వారంతా ఏపీ మూలాల వాళ్లే కావడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రజాప్రతినిధులు ఇచ్చిన సిఫారసు లేఖలను టీటీడీ బుట్టదాఖలు చేస్తున్నది. ఇదే విషయమై ఇటీవలనే కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు బహిరంగంగానే తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి నన్నూరి నర్సిరెడ్డి, బుంగునూరు మహేందర్‌రెడ్డి, అనుగోలు రంగశ్రీ, బూరగాపు ఆనందసాయి, సుచిత్ర ఎల్లా ఉన్నట్టుగా టీటీడీ వెల్లడించింది. కానీ సుచిత్రా ఎల్లా మినహాయిస్తే నన్నూరి నర్సిరెడ్డి టీడీపీ నేత, మిగతా ముగ్గురు జనసేన పార్టీకి చెందిన నేతలు. ఇలా టీటీడీ పాలకమండలిలో తెలంగాణకు ప్రాధాన్యత కల్పించకుండా మరోసారి అవమానించారని రాష్ట్ర భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చిగురుమామిడి తహసీల్ కార్యాలయం వద్ద వడ్ల కుప్ప పోసి ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వడ్లు ఇంకెప్పుడు కొంటరు?

- కొనుగోళ్లలో జాప్యంపై రైతులు, బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

చిగురుమామిడి/మాగనూరు, అక్టోబర్ 30: వడ్లు కొనాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్, నారాయణపేట జిల్లాల్లో రైతులు ఆందోళనకు దిగారు. కోతలు ప్రారంభమై దాదాపు 20 రోజులు కావస్తున్నా.. వడ్లు ఇంకెప్పుడు కొంటారంటూ బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి తహసీల్ కార్యాలయం ఎదుట వరి ధాన్యం కుప్ప పోసి రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి ఆటంకం లేకుండా వడ్లు కొనుగోలు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. అనంతరం తహసీల్దార్ ముద్దసాని రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. నారాయణపేట జిల్లా మాగనూరు మండలం కోల్పూరులో బుధవారం రైతులు ఆందోళనకు దిగారు. 30 రోజుల కిందట కోతలు కోసి విక్రయించేందుకు 500 బస్తాలకుపైగా వడ్లు సిద్ధంగా ఉన్నా అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని మండిపడ్డారు. ఈ విషయమై ఐకేపీ ఏపీఎం వనిత కుమారిని వివరణ కోరగా.. గన్నీ బ్యాగులు వచ్చాక వడ్లు కొనుగోలు చేస్తామని తెలిపారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం, పత్తి

- వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ముద్దయిన పత్తి బస్తాలు
- గంగాధర, గంభీరావుపేట మండలాల్లో నీటిపాలైన వరి ధాన్యం
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన పత్తి బస్తాలు
- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి: ఎమ్మెల్యే పల్లా

సిరిసిల్లా జిల్లా ముస్తాఫానగర్‌లో తడిసిన వడ్లను చూపిస్తున్న రైతులు

వరంగల్ జిల్లా ఎనుమాముల మార్కెట్ యార్డులో తడిసిన పత్తి బస్తాలు

న్యూస్‌నెట్‌వర్క్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): అకాల వర్షానికి పలు జిల్లాల్లోని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం, పత్తి తడిసిపోయాయి. పంటలు అమ్ముకునే దశలో వర్షానికి పాడైపోవడంతో అన్నదాతలు కన్నీరుపెట్టుకుంటున్నారు. బుధవారం భారీ వర్షం రావడంతో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి బస్తాలు తడిసిముద్దయ్యాయి. మధ్యాహ్నం వరకు కాంటాలు నిర్వహించిన తర్వాత ఒక్కసారిగా వర్షం కురిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉదయం నుంచి సాయంత్రం వరకు కురిసిన గాలివానతో పలు మండలాల్లో వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చెన్నారావుపేట, నర్సింహులపేట, కన్నాయిగూడెం, గోవిందరావుపేట, కాటారం మండలాల్లో వరి పంట దెబ్బతిన్నది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం నీటిపాలైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ముస్తఫానగర్‌లో తడిసిన వడ్లను చూపిస్తూ రైతులు కన్నీరు పెట్టుకున్నారు. అధికారులు జాప్యంతోనే వడ్లు తడిసిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఖమ్మం మార్కెట్‌లో రైతులు విక్రయానికి తరలించిన పత్తి బస్తాలు వర్షంతో తడిసి ముద్దయ్యాయి. పెనుబల్లి, కల్లూరు, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో ఆరబెట్టిన వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో అకాల వర్షానికి ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షపు నీటిలో మునిగిన ధాన్యాన్ని సేకరించేందుకు నానా అవస్థలు పడ్డారు.

మద్దతు ధరకు కొనాలి: ఎమ్మెల్యే పల్లా

జనగామలో తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో ఫోన్లో మాట్లాడారు. రైతులకు నష్టం జరగకుండా చూడాలని తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే

దమ. రైల్వే యొక్క తాజాదనం ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

ఓపెన్ T.N.No.s C/E.29/Elec/M/SC/ 24/ OSW/ TR/OT/2024-25, తేది: 29.10.2024

దిగువ తెలిపిన పనుల కొరకు 20.11.2024న 15.00 గం. వరకు దిగువ సంతకందారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1, ఇ-టెండరు నం. C/E.29/Elec/M/SC/24/OSW/TR/OT/2024-25, ఇ-టెండర్ నం. E-M-SC-24-OT-2024-25, పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్- షెడ్యూల్ A-(I) KZJ-BZA సెక్షన్: DKJ: డోర్నకల్ వద్ద కమ్యూనిటీ హాల్ & రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు రిప్లేస్‌మెంట్/ నవీకరణ. ii) KZJ-BZA సెక్షన్: BDCR: భద్రాచలం వద్ద కమ్యూనిటీ హాల్ & రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు రిప్లేస్‌మెంట్/ నవీకరణ, iii) సికింద్రాబాద్ డివిజన్ వద్ద డివిజనల్ RPF స్టోర్ ప్రతిపాదిత నిర్మాణం. iv) DEN/ C/SC అధికార పరిధిలో Gt, ఆలేరు మరియు NSKL స్టేషన్ల వద్ద గ్యాంగ్ టూల్ రూమ్స్ ఏర్పాటు చేయుట. v) డోర్నకల్ వద్ద హెల్త్ యూనిట్‌కు మెరుగుదల. v) వికారాబాద్ - వికారాబాద్ జంక్షన్ వద్ద కమ్యూనిటీ హాల్ ప్రతిపాదిత నిర్మాణం. vi) వికారాబాద్ - వికారాబాద్ జంక్షన్ వద్ద కమ్యూనిటీ హాల్ ప్రతిపాదిత నిర్మాణం. vii) SC-KZJ సెక్షన్-ADEN/ N/KZJ సబ్ డివిజన్ పరిధిలో DLS షెడ్/KZJ & GNP వద్ద స్టేజింగ్‌తో సహా ఓల్డ్ వాటర్ ట్యాంక్ రిప్లేస్‌మెంట్-షెడ్యూల్-B-KZJ-BZA-కేసముద్రం స్టేషన్ యార్డ్ (ట్రేస్‌పాస్ లొకేషన్) లో కి.మీ. 421/ 31-33 వద్ద LHS నిర్మాణం కొరకు ప్రతిపాదిత-విద్యుత్ ఏర్పాట్లు. టెండర్ విలువ: రూ. 45,87,570.55/-, బయానా: రూ. 91,800.00, CTF: 0, పూర్తిచేయు కాలం: 6 నెలలు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (M)/సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

11 నెలల్లో అంతా ఖతం!

మొదటిపేజీ తరువాయి...

ఇచ్చిన నోటిఫికేషన్లు, నిర్వహించిన పరీక్షలను కూడా తమ ఖాతాలో వేసుకొంటూ వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు బండారం వెలుగులోకి వచ్చింది. గత పదేండ్లలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలకు కేరాఫ్‌గా నిలిచిన తెలంగాణ ఇప్పుడు నిరుద్యోగానికి అడ్డాగా మారింది. నిరుద్యోగితలో దేశ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితులు నెలకొనడమే దీనికి నిదర్శనం. ఈ విషయాన్ని జూలై నాటికి సంబంధించి పీరియాడిక్ లేబర్ ఫోర్స్-2024, రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాంటెంపరరీ స్టడీస్ నేతృత్వంలో నిర్వహించిన తెలంగాణ ఎంప్లాయ్‌మెంట్ స్టడీ-2024 నివేదికలు వెల్లడించాయి.

రాష్ట్రంలో ఉపాధికి కటకట

పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే-2024 ప్రకారం.. 15-59 ఏండ్ల మధ్య వయసున్న వారిలో దేశవ్యాప్తంగా నిరుద్యోగిత రేటు సగటున 3.5% నమోదైతే, తెలంగాణలో ఇది 5.1 శాతంగా రికార్డయ్యింది. 15-29 ఏండ్ల మధ్య వయసున్న వారిలో దేశవ్యాప్తంగా నిరుద్యోగిత రేటు సగటున 10.2% ఉంటే, తెలంగాణలో 16.6 శాతంగా నమోదైంది. జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణలో నిరుద్యోగిత రేటు 6.4% ఎక్కువగా ఉన్నది. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మృగ్యమయ్యాయనడానికి ఇదే నిదర్శనమని పీరియాడిక్ లేబర్ ఫోర్స్ ఈ సందర్భంగా వెల్లడించింది. నిరుద్యోగిత అంశంలో తెలంగాణతో పోలిస్తే బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఎంతో మెరుగ్గా ఉన్నట్టు నివేదిక గుర్తు చేసింది.

పట్టణాల్లో మరింత తీవ్రతరం

రాష్ట్రంలో నిరుద్యోగిత రేటు పెచ్చరిల్లడానికి గల కారణాలను తెలంగాణ ఎంప్లాయ్‌మెంట్ స్టడీ-2024 నివేదిక వివరించింది. కంపెనీల ఏర్పాటులో మందగమనం, పారిశ్రామికరంగంలో ఆశావహ దృక్పథం సన్నగిల్లడం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సిలబస్‌లో బోధించకపోవడం, అసంఘటితరంగంలో శ్రామికవాటా పెరిగిపోవడం తదితర అంశాలు తెలంగాణలో నిరుద్యోగానికి కారణంగా నివేదిక అభిప్రాయపడింది. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే, పట్టణప్రాంతాల్లో నిరుద్యోగం మరింత ఎక్కువగా ఉన్నట్టు నివేదిక వెల్లడించింది. గ్రామీణప్రాంతాల్లో నిరుద్యోగం 9.7 శాతంగా ఉంటే, పట్టణప్రాంతాల్లో 25.4 శాతంగా ఉన్నట్టు వివరించింది. ముఖ్యంగా డిగ్రీ పట్టా తీసుకొన్న గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా మారుతున్నారని, కాలేజీ గ్రాడ్యుయేట్లలో 20% మంది, డిప్లొమా తీసుకొన్న విద్యార్థుల్లో 19.7% మంది ఎలాంటి ఉపాధి అవకాశాలులేకుండా మిగిలిపోతున్నట్టు నివేదిక ఆందోళన వ్యక్తంచేసింది.

**బీఆర్ఎస్ ప